# జీవనశైలికి అనుగుణంగా మారాలి

ఎన్సీడీ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో అంబరీష



**డీఎంహెచ్‌వో అంబరీష**

మహబూబాబాద్, అక్టోబర్ 3 : మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని డీఎంహెచ్‌వో అంబరీష పేర్కొన్నారు. మంగళవారం ఐడీవోసీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్యాధికారులు, ఎన్సీడీ నర్సులు, హెల్త్ సూపర్‌వైజర్లకు ఎన్సీడీపై డీఎంహెచ్‌వో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రమ లేకపోవడం వల్ల డయాబెటిస్, రక్తపోటు, క్యాన్సర్ వ్యాధులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. వ్యాధి నిర్ధారణ, చికిత్స అందించడంలో సరైన విధంగా వైద్యం అందించాలని సూచించారు. పది, పదిహేను రోజుల్లో ఊరూరా ఎన్సీడీ స్క్రీనింగ్ ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఓఎన్సీడీ రాజ్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ కేవీ రాజు, డీడీఎం రాజ్‌కుమార్, డీఈవో ఉమాకర్, సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ రమేశ్, వైద్యాధికారులు, ఎన్సీడీ సూపర్‌వైజర్లు, ఎన్సీడీ స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.



ముంగిమడుగులో మిర్చి పంటను పరిశీలిస్తున్న ఏవో జహీద్

## సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

నర్సింహులపేట, అక్టోబర్ 3 : వరి, మిరుపలో వచ్చే చీడ పీడల నివారణకు రైతులు సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని ఏవో జహీద్ సూచించారు. మంగళవారం మండలంలోని ముంగిమడుగు గ్రామంలో మిర్చి, వరి పంటలను పరిశీలించారు. వరిలో ఉల్లికోడు (గొట్టం రోగం) ఆకుముడత మొగి పురుగు నివారణ బైఫెంత్రిన్ (సూపర్ స్టార్ లేదా టాల్ స్టార్) 320 ఎంల్, లేదా క్లోరైపైరిఫోస్ 20 ఈసీ, 500 ఎంఎల్, వేపనూనె 50ఎంఎల్ ఒక ఎకరానికి కలిపి రెండు మందుల్లో ఏదో ఒకదానిని మాత్రమే పిచికారీ చేసుకోవాలని సూచించారు. మిర్చిలో తెల్ల దోమ, పచ్చ దోమ తామర పురుగులు, నివారణకు తియోమెత్తక్సమ్ (అక్టరా) 40 గ్రాములు 200 లీటర్ల నీటితో,వేప నూనె 500ఎంఎల్ ఒఎకరానికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు శోభ, యాదలక్ష్మి, శ్రీశైలం, ఏఈఓలు రామకృష్ణ, కరిష్మా, మౌనిక ఉన్నారు.

**దంతాలపల్లిలో..**

దంతాలపల్లి : మిర్చి సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఓ కుమార్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో అయిల్ పామ్, మిర్చి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తి, వరి పంట చీడపీడల నివారణపై రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్‌పామ్ లాంటి పంటలను సాగు చేసి రైతులు దీర్ఘకాలిక లాభాలు పొందవచ్చన్నారు.ఏఈఓ శిరీషా, ఆయిల్‌ఫెడ్ అధికారి యుగేంధర్, రైతులు సంజీవరెడ్డి, భిక్షంరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ కుమార్‌యాదవ్

### కేంద్ర హోం సహాయక మంత్రి

## కుమారుడిపై చర్యలు తీసుకోవాలి

నెల్లికుదురు, అక్టోబర్ 3 : లఖీంపూర్ ఘటనలో నలుగురు రైతులు, ఒక విలేకరి మరణానికి కారకుడైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశీశ్ కుమార్ మిశ్రాపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు పెరుమాండ్ల తిలక్ బాబు, ఇస్సంపల్లి సైదులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లఖీంపూర్ ఘటన సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయ కులు వెంకన్న, రవి, దేవ్ సింగ్ పాల్గొన్నారు.



జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

## జిల్లాస్థాయి పోటీలకు ఆలేరు విద్యార్థుల ఎంపిక

నెల్లికుదురు, అక్టోబర్ 3 : మండలంలోని ఆలేరు జడ్పీ పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు కేసముద్రంలోని జోనల్ స్థాయి కబడ్డీ, ఖో ఖో పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం ఏ రాందాస్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అండర్ –14 విభాగంలో బాలికలు, బాలురు ఖో ఖో పోటీల్లో ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. అండర్–17 విభాగంలో బాలికలు ఖోఖోలో ప్రథమ స్థానంలో నిలిచారు. అండర్ –14 విభాగంలో బాలురు కబడ్డీలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పాఠశాల నుంచి మొత్తంగా 20 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఆ విద్యార్థులను పీఈటీ కిషన్, జడ్పీటీసీ మేకపోతు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కాలేరు శ్రీవేణి, పాఠశాల చైర్మన్ గోపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



ఎమ్మెల్సీ రవీందర్‌రావును సన్మానిస్తున్న ఆటో యూనియన్ సభ్యులు

## ఎమ్మెల్సీ రవీందర్‌రావుకు సన్మానం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 3 : జిల్లా పరిధిలోని గుమ్ముడూరు రెవెన్యూ పరిధిలో ఆటోనగర్ కోసం 12 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. సహకరించిన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావును మంగళవారం ఆటో మెకానిక్ వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎడ్ల వేణు, వెంకన్న, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## చెక్కు అందజేత

కొత్తగూడ, అక్టోబర్ 3: మండలంలోని దుర్గారం గ్రామానికి చెందిన పత్తిపాక రంజిత్‌కు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన బీసీ బంధు రూ.ఒక లక్షా చెక్కును బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కే వేణు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తిదారులను ఆదుకుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూనాయక్, కొనకటి ప్రశాంత్, నాయకులు సునారి మోహన్, బొల్లు రవి, చింత అనిత్, సంతోష్, వీరస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎంను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ సంఘ బాధ్యులు

## హెచ్‌ఎంలకు సన్మానం

పెద్దవంగర, అక్టోబర్ 3 : బదిలీపై వచ్చిన వివిధ పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలను పీఆర్‌టీయూ సంఘ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు గొట్టిముక్కల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో పీఆర్‌టీయూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘ నాయకులు రమేశ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, సోమయ్య, సురేశ్ కుమార్, అంజయ్య, యాకూబ్‌పాషా, రాజేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

## రైతు వ్యతిరేక బీజేపీని గద్దె దింపాలి

చిన్నగూడూరు, అక్టోబర్ 3 : రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గునిగంటి మోహన్ అన్నారు. మండల కేంద్రంలోని దాశరథి సెంటర్‌లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు ఉద్యమంలో పలువురిపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని వీడాలన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్, లింగయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ రహీంపాషా, మైబెల్లి, రాజు, స్టాలిన్, వీరన్న, వెంకన్న పాల్గొన్నారు.

# మండలాలకు చేరిన బతుకమ్మ చీరెలు

**నేడు పంపిణీని ప్రారంభించనున్న ప్రజాప్రతినిధులు**

నెల్లికుదురు, అక్టోబర్ 3 : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన సద్దుల బతుకమ్మ పండుగకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే బతుకమ్మ చీరెలను నేటి నుంచి మహిళలకు అందివ్వనున్నట్లు ఎంపీడీవో శేషాద్రి తెలిపారు. బతుకమ్మ చీరెలు మంగళవారం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 36 గ్రామాల్లో 17,200 మంది లబ్ధిదారులకు 15 వేల చీరెలు మండల కేంద్రాలనికి చేరుకున్నాయని, మిగిలిన 2,200 చీరెల 2 రోజుల్లో రానున్నట్లు తెలిపారు. బతుకమ్మ చీరెలను అధికారికంగా నేడు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అన్ని గ్రామాల్లో లబ్ధిదారులకు అందివ్వనున్నట్లు తెలిపారు.

**చిన్నగూడూరులో..**

చిన్నగూడూరు : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించనున్న బతుకమ్మ చీరెలు మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయానికి మంగళవారం చేరుకున్నాయి. రంజాన్‌కు ముస్లింలు, క్రిస్మస్‌కు క్రైస్తవులకు కానుకలు ఇస్తున్న విషయం తెలిసిందే. అలాగే హిందువులకు దసరా కానుకగా 18 ఏండ్లు నిండిన మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం చీరెలను అందిస్తున్నది. ఈ సందర్భంగా తహసీల్దార్ మహబూబ్‌అలీ, ఎంపీడీఓ శ్యాంసుందర్ మాట్లాడారు. మండల వ్యాప్తంగా 5,353 మంది మహిళలకు మొదటి విడుతలో 3,840 చీరలు చిన్నగూడూరుకు చేరుకున్నట్లు తెలిపారు. అన్ని పంచాయతీలకు తరలించి వారంలోపు చీరెల పంపిణీ చేపట్టనున్నట్లు వారు తెలిపారు.



నెల్లికుదురు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్న బతుకమ్మ చీరెలు



చిన్నగూడూరు : మండలానికి వచ్చిన చీరెలను చూపుతున్న తహసీల్దార్, ఎంపీడీఓ